ధాన్యం అక్రమాలపై రాష్ట్రానికి నోటీసులు

బీఆర్ఎస్ నేత పెద్ది పిల్‌పై హైకోర్టు స్పందన

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): పౌరసరఫరాల సంస్థ సేకరించిన ధాన్యాన్ని ప్రైవేట్ కంపెనీలకు విక్రయించడంలో పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకుందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి చేపట్టిన న్యాయపోరాటంలో హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ఈ-వేలంలో ధాన్యాన్ని దక్కించుకున్న ప్రైవేటు కంపెనీలకు కూడా తాఖీదులు అందాయి. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావుతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఆదేశించింది. ఈ కేసులో ప్రతివాదులైన పౌరసరఫరాలశాఖ ముఖ్యకార్యదర్శి, పౌరసరఫరాల సంస్థ ఎండీ, కమిషనర్, జనరల్ మేనేజర్, మార్కెటింగ్ జనరల్‌మేనేజర్, భారత ఆహార సంస్థ, ఈ-టెండరు దక్కించుకున్న నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫార్మర్స్, మంచుకొండ ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్, హిందుస్థాన్ ఎంటర్‌ప్రైజెస్, ఎల్జీ అగ్రి ఇండస్ట్రీస్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఖజానాకు 1100 కోట్ల నష్టం

దాన్యం కొనుగోలుకు నిర్వహించిన టెండర్‌లో పేర్కొన్నదాని కంటే మిల్లర్ల నుంచి అదనంగా వసూలు చేయడంపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, పౌరసరఫరాల సంస్థ మాజీ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపిస్తూ, ధాన్యం కొనుగోలు టెండర్ల ద్వారా భారీ నష్టం వచ్చేలా చేసిన అధికారులపై ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదని చెప్పారు. దీనిపై పిటిషనర్ ఫిర్యాదు చేసినా ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఏజన్సీల మధ్య జరిగిన ఒప్పందంలో అవకతవకల ఫలితంగా రూ.1100 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపారు.

అక్రమాల వెనుక పెద్దల హస్తం: పెద్ది

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సివిల్ సప్లయీస్ కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని పెద్ది సుదర్శన్‌రెడ్డి చెప్పారు. నర్సంపేటలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. బిడ్డర్ ప్రభుత్వానికి డబ్బులు చెల్లించకుండా పూర్తి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్నట్టు బీఆర్ఎస్ రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఈ వ్యవహారంలో పెద్దల హస్తం ఉన్నదని, నిబంధనలకు విరుద్ధంగా అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.

వడ్ల కుంభకోణం జరిగిందిలా..

బీఆర్ఎస్ హయాంలో సేకరించిన రూ.7 వేల కోట్ల విలువచేసే 35 లక్షల టన్నుల ధాన్యం అమ్మకాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ టెండర్లు పిలిచింది. స్థానిక మిల్లర్లు ధాన్యాన్ని క్వింటాకు రూ.2,100 చొప్పున కొంటామని చెప్పినా, వారికి ఇవ్వకుండా టెండర్లు పిలిచింది. రూ.1,885 నుంచి రూ.2,007 కోట్ చేసిన కేంద్రియ భండార్, ఎల్జీ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ కంపెనీ, నకాఫ్ సంస్థలు దాన్యాన్నిదక్కించుకున్నాయి. ఈ నాలుగు సంస్థలు గోదాముల్లోని ధాన్యాన్ని తీసుకెళ్లకుండా క్వింటాకు రూ.2,230 చెల్లించాలని రాష్ట్రంలోని 4,000 రైస్ మిల్లర్లను బ్లాక్ మెయిల్ చేశాయి. 35 లక్షల టన్నుల ధాన్యానికి సగటున క్వింటాకు కనీసం రూ.200 చొప్పున అదనంగా వసూలు చేసినా రూ.700-800 కోట్లు అవుతుంది. ప్రభుత్వ పెద్దలే కావాలని తక్కువకు గ్లోబల్ టెండర్లు పిలిచి కట్టబెట్టారని, ఇందులో రూ.700 కోట్లు నుంచి 800 కోట్ల వరకు స్కామ్ జరిగిందని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌తోపాటు బీజేపీకి కూడా ఆరోపించింది. గత ప్రభుత్వం సేకరించిన ధాన్యంలో 1.60 లక్షల టన్నుల సన్నబియ్యం ఉంటే వాటిని రూ.22కు అమ్మి అవే బియ్యాన్ని ఈ నాలుగు సంస్థల నుంచి కిలోకు రూ.57 చొప్పున కొన్నది. ఇందులో రూ.300 కోట్ల కుంభకోణం చోటుచేసుకున్నదని విపక్షాలు మండిపడ్డాయి.

ఫార్మాసిటీకి భూములిచ్చేది లేదని అధికారులకు తెగేసి చెప్తున్న న్యాల్‌కల్ మండలం డప్పూర్‌కు చెందిన మహిళా రైతులు

ఫార్మాసిటీకి భూములియ్యం

అధికారులకు తెగేసి చెప్పిన రైతులు

న్యాల్‌కల్, సెప్టెంబర్ 6: ప్రాణాలు పోయినా సరే ఫార్మాసిటీకి భూములు ఇచ్చేది లేదని సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం వడ్డి, డప్పూర్, మల్గి గ్రామాలకు చెందిన రైతులు స్పష్టం చేశారు. ఎస్పీ చెన్నూరి రూపేశ్ ఆదేశాల మేరకు జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం డప్పూర్‌లో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, రైతులతో సమావేశమయ్యారు. భూసేకరణపై వారితో చర్చించారు. బాధిత రైతులు మాట్లాడుతూ.. తమ గ్రామాల పరిధిలో రెండు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం గుట్టుచప్పుడు కాకుండా అధికారులు సర్వే చేసి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. భూములను సేకరించేందుకు గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నించడం సరికాదని అన్నారు. జీవనాధారమైన పచ్చని భూముల్లో ఏడాదికి రెండు, మూడు పంటలను పండిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నట్టు చెప్పారు. అలాంటి భూములను ఫార్మాసిటీకి ఇచ్చి.. తాము చావాలా? అని మహిళా రైతులు ప్రశ్నించారు. ఫార్మాసిటీ ఏర్పాటుతో కాలుష్యం ఏర్పడి తమ ప్రాంతం దెబ్బతినడంతోపాటు ఆరోగ్యాలు పాడయ్యే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. భూసేకరణకు ప్రభుత్వం కవ్వింపు చర్యలకు పాల్పడితే భయపడేది లేదని హెచ్చరించారు. ప్రాణాలు పోయినా భూములు ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. ఈ ప్రాంతంలో ఫార్మాసిటీ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం వారు డీఎస్పీకి వినతి పత్రం అందజేశారు. బాధిత రైతుల సమస్యలను కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్తానని డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు.

ఫార్మాసిటీ ఉంటుందా? లేదా?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు
- వివరణకు ఇదే చివరి అవకాశమని స్పష్టం చేసిన జస్టిస్ కే లక్ష్మణ్

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లిలో ఫార్మాసిటీని ఏర్పాటు చేస్తారో లేదో చెప్పాలని హైకోర్టు రాష్ట్ర ప్రభత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం వివరణ ఇచ్చేందుకు చివరి అవకాశాన్ని ఇస్తున్నామని, మరోసారి అవకాశం ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది. ఫార్మా సిటీ ఏర్పాటు కోసం సేకరించిన భూముల పరిహార అవార్డు చెల్లదంటూ సింగిల్ జడ్జి తీర్పు వెలువరించినందున తమ భూములపై ఆంక్షలు ఎత్తివేయాలని కోరుతూ మేడిపల్లికి చెందిన దాదాపు 50 మంది దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ కే లక్ష్మణ్ శుక్రవారం విచారణ జరిపారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది ఏ దివ్య వాదనలు వినిపిస్తూ.. అక్కడ బల్క్‌డ్రగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం లేదని, లైఫ్‌సైన్సెస్ పరిశ్రమలను ఏర్పాటు చేయించాలన్న ఆలోచనలో అధికారులు ఉన్నారని చెప్పారు. దీంతో ఏ అధికారి ఆ వివరణ ఇచ్చారో చెప్పాలని కోర్టు ప్రశ్నించింది.

- సారూ.. సుద్దాల ఇప్పుడు గుర్తొచ్చిందా?

మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ వెంకస్వామిని మహిళలు నిలదీశారు. 'సారూ.. మా సుద్దాల గ్రామం ఇప్పుడు గుర్తుకు వచ్చిందా?' అంటూ ఒక్కసారిగా మహిళలంతా సమస్యలను ఏకరువు పెట్టారు. 'సుద్దాల వాగు మీద వంతెన లేక మస్తు తిప్పలు పడుతున్నం. మీరు ఎంపీగా గెలిచినప్పుడే బ్రిడ్జి కడుతమని చెప్పిన్రు. ఇప్పటి దాకా కట్టకపోతిరి. మీ కాంగ్రెస్ పాలనలో కనీసం పంచాయతీ సెక్రటరీ కూడా సక్రమంగా పని చేస్తలేడు. ఊర్లో కరెంట్ బుగ్గలు లేవు. విష జ్వరాలు వచ్చి మంచం పట్టినా ఒక్క వైద్య శిబిరం కూడా పెట్టకపోతిరి. సర్కారు బడి చుట్టూ బురద నిలిచి పిల్లలు ఇబ్బంది పడుతున్నరు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎర్త్ వైర్లు సరిగా లేక పశువులు చనిపోతున్నా పట్టించుకునే వారే లేరు. గత ప్రభుత్వంలో అధికారులు మంచిగ పనిచేసిన్రు. ఇప్పుడు మరీ అధ్వానంగా ఉన్నది' అంటూ ఒక్కో సమస్యపై నిలదీశారు. త్వరలో సమస్యలన్నింటికీ పరిష్కారం చూపుతానని చెప్పిన ఎమ్మెల్యే అక్కడి నుంచి వెళ్లిపోయారు. - చెన్నూర్ రూరల్

ఆర్టీసీ కార్మికులకు 12వేలు ఫెస్టివల్ అడ్వాన్స్ ఇవ్వాలి

- 10న నిర్వహించే డిమాండ్స్ డే తాత్కాలికంగా వాయిదా
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు ఆర్టీసీ జాక్ ప్రతినిధుల విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): పండుగల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు, ఉద్యోగులకు అడ్వాన్స్‌లు ఇచ్చే పద్ధతిని పునరుద్ధరించాలని టీజీఎస్ఆర్టీసీ జాక్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆర్టీసీ జాక్ కార్యాలయంలో జాక్ ప్రతినిధుల అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం టీజీఎస్ఆర్టీసీ ఎండీకి వినతి పత్రం అందజేసినట్టు జాక్ చైర్మన్ ఇదురు వెంకన్న, టీఎంయూ ప్రధాన కార్యదర్శి ఎం థామస్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు పండుగల సందర్భంగా 'ఫెస్టివల్ అడ్వాన్స్'ను ప్రతి ఉద్యోగికి రూ.12వేలు చెల్లించి, ప్రతి నెల వేతనంలో ఏడాది పాటు రికవరీ చేసుకోవాలని కోరారు. 'సద్దుల బతుకమ్మ', 'దసరా' పండుగలు త్వరలో రాబోతున్నందున సెప్టెంబర్ నెల వేతనంలో పండుగ అడ్వాన్స్ జమ చేసి, అక్టోబర్ 1 జీతంలో చెల్లించాలని ఎండీ సజ్జనార్‌ను కోరారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలు నేపథ్యంలో 10న నిర్వహించ తలపెట్టిన ఆర్టీసీ జాక్ 'డిమాండ్స్ డే'ను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో జాక్ కో-కన్వీనర్లు సుద్దాల సురేశ్, బాబు, పీ కమలాకర్‌గౌడ్, బీడీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పడగ విప్పిన లోన్ యాప్స్

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా అరునక్కనగర్‌లో నివసించే ఎన్ శ్రీకాంత్ (29) ప్రైవేట్ లోన్‌యాప్‌లో సుమారు రూ.5 లక్షల వరకు అప్పులు చేశాడు. ఒక నెల ఈఎంఐ కట్టకపోవడంతో లోన్ యాప్ నిర్వాహకుల నుంచి వేధింపులు మొదలయ్యాయి. ఓ వైపు అప్పటికే చేసిన కొన్ని అప్పులు తీర్చలేక, మరోవైపు లోన్‌యాప్ నిర్వాహకుల వేధింపులను తట్టుకోలేక శ్రీకాంత్ గత నెల 24న సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య చేసుకున్నాడు.

- ఈఎంఐ చెల్లింపు ఒక్కరోజు ఆలస్యమైనా వేధింపులే
- జనాన్ని పీడించి ప్రాణాలు తీస్తున్న వైనం
- ఈ ఏడాది ఇప్పటికే 32 మంది వరకు ఆత్మహత్య
- ప్రభుత్వ నియంత్రణలేక కుటుంబాలు ఛిన్నాభిన్నం

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): సోషల్ మీడియాలో లోన్ యాప్స్ మళ్లీ పడగ విప్పుతున్నాయి. వాటి నిర్వాహకులు ఆకర్షణీయమైన ప్రకటనలతో వలవేసి, తక్కువ వడ్డీకే రుణాలిస్తామంటూ ఎంతో మందిని, ముఖ్యంగా యువతను తమవైపు తిప్పుకుంటున్నారు. ఎలాంటి షరతులు పెట్టకుండానే అప్పులు ఇస్తున్నారు. వారి నుంచి రుణాలు తీసుకున్న వారు ఈఎంఐ చెల్లించడంలో ఒక్కరోజు ఆలస్యమైనా ప్రాణాలు తోడేస్తున్నారు.



పదే పదే అవే యాడ్స్

అనధికారిక లోన్ యాప్స్ సోషల్ మీడియాలో విచ్చలవిడిగా ప్రకటనలు గుప్పిస్తున్నాయి. వాటిని ఎవరైనా చూసినా, చదివినా, లైక్ చేసినా.. పదే పదే అలాంటి యాడ్స్‌తో కవ్విస్తున్నాయి. తక్కువ వడ్డీని ఆశచూపుతూ లోన్ తీసుకునేలా టెంప్ట్ చేస్తున్నాయి. ఆర్థిక అవసరాల కోసం వాటి వలలో పడి ఒకసారి లోన్ ప్రాసెస్ మొదలుపెడితే సమస్యలను ఆహ్వానించినట్టే. ప్రతి దశలోనూ వారికి మన ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన అనుమతులు ఇస్తూనే ఉండాలి. లేకపోతే లోన్ ప్రాసెస్ ముందుకెళ్లదు. ఇలా మన కాంటాక్ట్స్, ఫొటోలు, రికార్డింగ్ వీడియోలు, వాయిస్ రికార్డింగ్‌లు, లొకేషన్, కెమెరా పర్మిషన్స్, ఫోన్‌లోని ఇతర యాప్స్ పర్మిషన్స్ అన్నీ వారి గుప్పిట్లోకి తెచ్చుకున్న తర్వాత ప్రాసెసింగ్ ఫీజు, ఈఎంఐ ఫీజులతో కలిపి డబ్బులు మన అకౌంట్‌లో జమ చేస్తారు.

వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలు

లోన్ యాప్స్ నిర్వాహకులకు ఈఎంఐ చెల్లింపు ఒక్కరోజు ఆలస్యమైనా మన కాంటాక్ట్ లిస్టులోని బంధువులకు ఫోన్లు చేస్తుంటారు. మన ఫోన్ గ్యాలరీలోని ఫొటోలను మార్ఫింగ్ చేసి మిత్రులకు, బంధువులకు పంపుతుంటారు. తీసుకున్న అప్పు చెల్లించడం చేతకాని వాడంటూ మనపై ముద్రవేస్తారు. దీంతో పరువు పోయి ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ఏడాది ఇప్పటికే 32 మంది ఆత్మహత్య చేసుకున్నట్టు సైబర్ నిపుణులు చెప్తున్నారు.

సైబర్ సెక్యూరిటీ బ్యూరో చర్యలేవి?

మానసికంగా వేధించి ఎంతో మంది ప్రాణాలను తోడేస్తున్న లోన్ యాప్స్ నిర్వాహకులపై, సోషల్ మీడియాలో ఆ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్న ఇన్‌ఫ్లూయెన్సర్లపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైతం ఈ దారుణలపై దృష్టిపెట్టడం లేదు. దీంతో లోన్ యాప్‌ల ఆగడాలు నానాటికీ పెచ్చరిల్లుతున్నాయి.

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వాహన సేవల బుక్‌లెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 6 (నమస్తే తెలంగాణ): తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను టీటీడీ ఈవో జే శ్యామలా రావు ఆవిష్కరించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్ఓ శ్రీధర్, సీఈ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు. భారీ వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టడంతో తిరుమలకు మళ్లీ భక్తుల రద్దీ పెరుగుతోంది. శ్రీవారి ఉచిత సర్వదర్శనానికి 8 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుంది. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 గంటల సమయం పడుతున్నది.

అధిక లాభాల కోసం ఆశపడి

అప్పుల్లో కూరుకుపోయి విద్యార్థి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 6: అధిక లాభాల కోసం ఆశపడిన ఓ విద్యార్థి లోన్ యాప్‌లో పెట్టుబడి పెట్టి భారీగా నష్టపోయాడు. దీంతో అప్పుల్లో కూరుకుపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ విషాద ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా మద్దూర్ మండల కేంద్రానికి చెందిన రుమాండ్ల భానుప్రకాశ్ (22) తల్లి కృష్ణవేణితో కలిసి హైదరాబాద్ షాపూర్‌నగర్‌లోని సంజయ్‌నగర్‌లో నివసిస్తున్నాడు. రామాంతాపూర్‌లోని అరోరా కళాశాలలో ఎంసీఏ చదువుతున్న భానుప్రకాశ్.. టెలిగ్రామ్ యాప్ ద్వారా తనకు వచ్చిన సందేశాలను చూసి ఓ లోన్ యాప్‌లో పెట్టుబడి పెట్టాడు. ఆరంభంలో మంచి లాభాలు రావడంతో మరింత ఆశపడిన భానుప్రకాశ్.. బంధుమిత్రుల వద్ద అప్పుచేసి దాదాపు రూ.65 వేలు డిపాజిట్ చేశాడు. కానీ, ఆ నగదుతోపాటు లాభం తన ఖాతాలో జమకాకపోవడంతో మెసేజ్ ద్వారా ఆ లోన్ యాప్ నిర్వాహకులను సంప్రదించాడు. దీంతో భానుప్రకాశ్ ఖాతాలో రూ.10 లక్షల బ్యాలెన్స్ ఉంటేనే డిపాజిట్, లాభం వస్తుందని లేకుంటే ఆ సొమ్ము రాదని లోన్ యాప్ నిర్వాహకుల నుంచి సమాధానం వచ్చింది. ఈ క్రమంలో బంధుమిత్రుల అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురైన భానుప్రకాశ్ గురువారం రాత్రి తన తల్లికి చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడు. అనంతరం భానుప్రకాశ్ ఆచూకీ కోసం గూగుల్ యాప్ ద్వారా వెతకడంతో జీడిమెట్ల ఫాక్స్ సాగర్ చెరువు వద్ద అతని ఫోన్ లొకేషన్‌ను చూపించింది. అక్కడ చెరువు కట్టపై ద్విచక్రవాహనంలో అతని సెల్‌ఫోన్, ఇతర వస్తువులు ఉన్నప్పటికీ భానుప్రకాశ్ మాత్రం కనిపించలేదు. దీనిపై శుక్రవారం ఉదయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగారు. ఫాక్స్‌సాగర్ చెరువు నుంచి భానుప్రకాశ్ మృతదేహాన్ని వెలికితీసి, గాంధీ దవాఖానకు తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కల్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★పద్మశాలి: 32 Yrs, 5'8", M.Tech., Sr. Data Scientist, Genpact, 30 Lakhs P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★పద్మశాలి: 29 Yrs, 5'10', B.Tech., Software, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★ పద్మశాలి: 31 Yrs, 5'8' B.Tech, MS, Sr. Associate Analyst, USA, 120K P/A, H1-B గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★ పద్మశాలి: 33 Yrs, 5'6", MBBS, PG, Central Govt. Doctor గల వరుడికి తగిన PG. Doctor వధువు కావలెను. 9701960229

★ పద్మశాలి: 28 Yrs, 5'9' B.Tech, Sr. Software Analyst, Infosys, 11 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777

★ పద్మశాలి: 33 Yrs, 5'8", B.Tech., Software, 16 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444

★పద్మశాలి: 30 Yrs, 5'8", MBA, SWE, Hyd, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను 9030315599

★ పద్మశాలి: 29 Yrs, 5'7" CA, Software, Deloitte, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★ పద్మశాలి: 31 Yrs, 5'6", B.Tech, Sr. Automation Engg., Hyd, Legato, 24 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★ పద్మశాలి: 30 Yrs, 5'10", B.Tech, Network Engg. 10 Lakhs P/A గల Well Settled వరుడుకి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను

★పద్మశాలి: 28 Yrs, 5.6", B.Tech., Software, Hyd, 17 Lakhks P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★పద్మశాలి: 30 Yrs, 5'4", B.Tech, Software (JD Margan), Hyd, 13 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★పద్మశాలి: 25 Yrs, 5'2", B.Tech, Software Engg., 8 Lakhs P/A, 5 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★పద్మశాలి: 33 Yrs, 5'3", M.Tech., Sr. Software, 20 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★పద్మశాలి: 30 Yrs, 5'3", MBBS, MD (Anesthesia) Doctor గల Well Settled వధువుకి తగిన MD Doctor వరుడు కావలెను. 9248064777

★పద్మశాలి: 30 Yrs, 5'4", B.Tech., MS in UK, Software గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

★పద్మశాలి: 28 Yrs, 5'2", CA, Analyst, 14 Lakhs P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★పద్మశాలి: 30 Yrs, 5'2", MBA, Software, 15 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★పద్మశాలి: 27 Yrs, 5'6", B.Tech., MS, Software, USA, 120K P/A గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★పద్మశాలి: 28 Yrs, 5'8", BE, MS, Software in Singapoor వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

ఉచిత వివాహ వేదిక

★ ద్వితీయ ఉచిత వివాహ వేదిక, OC, BCల వారికి సేవా దృక్పదంతో వివాహ సంబంధాలు చూడబడును. సెల్: 9059827307, WhatApp : 9948417089.

వరుడు కావలెను

★ఆర్య వైశ్య: 21y&23y&24y&26y&28y&30y&31y & 33y&34y&36y&37y&39y&41y&42y&44y&45y&47y &48y&50y&53y&55y&57y&58y&59y/జి.సుప్రజా గుప్తా "మా సేవ" (Since1998):PH/WA:9291503949.

4 లైన్ల ప్రకటనకు 500/- (+GSTఅదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
98480 77857